

ముచ్చర్ల లో వరి కోత మిషన్ విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ యంత్రం దగ్ధం

హత్నూర 20 నవంబర్ (ప్రజా జ్యోతి)

విద్యుత్ తీగలు తగిలిహార్వెస్టర్ (వరికోసే మిషన్)యంత్రం కాలి బూడిదైన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

శనివారం 21 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ

కుటుంబ జీవిత బీమా పథకం

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే ఒక వినూత్న కార్యక్రమమని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం, మెదక్ జిల్లాలోచేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమానికికలెక్టర్ హాజరై, లాంఛనంగా పారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఈ పథకం వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు.

మిగతా 2 లో

హోతి (కే) కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ లో అవగాహన సదస్సు

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సీనియర్ సివిల్ జడ్జ్ జి.కవితా దేవి





జహీరాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి న్యూస్)

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి కస్తూర్బా బాలికల హాస్టల్ విద్యార్థు లకు జి కవితా దేవి, మండల్ చైర్మన్ లీగల్ సర్వీస్ సీనియర్ సివిల్ జడ్జ్ నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకో వాలని, పెద్దలను తోటి వారిని గౌరవించాలని, చదువు తోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొం దించుకోవాలని అన్నారు.

మిగతా 2 లో

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ముఖ్య ఉద్దేశం

సాధారణంగా ఎల్ఐసీ వంటి జీవిత బీమా పథకాల కోసం ప్రజలు ప్రతి ఏటా సొంతంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రాష్ట్రంలోని కోటి పైచిలుకు కుటుంబాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని తెలిపారు. తద్వారా ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని సూచించారు.

అర్హత వయసు

18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ సభ్యుల పేరు మీద బీమా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. పుట్టిన తేదీ నిర్ధారణకు ఆధార్ కార్డులో ఉన్న తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారని, క్యాంపులకు వచ్చే ముందు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకు రావాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తింపు

ఈ పథకంలో పేద, ధనిక, ఏపీఎల్, బీపీఎల్ అనే తేడాలు లేవని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.



రైతు బీమా ఉన్న వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, రైతు బీమాతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు ఎలాంటిసంబంధం లేదని స్పష్టం చేశారు.

నామినీ ఎంపిక లబ్ధిదారుడిదే

బీమా ద్వారా వచ్చే మొత్తాన్ని (ఉదాహరణకు రూ.5 లక్షలు) ఎవరికి ఎంత వాటా ఇవ్వాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చని తెలిపారు. పిల్లల పేరు మీద గానీ, భార్యాభర్తల పేరు మీద గానీ, ఇద్దరు పిల్లలు ఉంటే 50-50 శాతం (లేదా) ఇతర విధంగా తమ ఇష్టానుసారం వాటాలను కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవచ్చని వివరించారు.ఈ గ్రామంలో సుమారు 700 కుటుంబాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు ఉంటే దానిని సమర్పించాలని, లేని పక్షంలో అందుబాటులో ఉన్న ఫారాన్ని పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఫారంలో పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, అనంతరం నమోదు చేసిన వివరాలను మరోసారిసరిచూసుకోవాలని తెలిపారు.గతంలో రైతు బీమా నమోదు చేసుకున్న వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో నిర్దేశించిన వ్యవధి లోపు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్యాంపులకు తరలి వచ్చే లబ్ధిదారులకు తగిన వసతులు కల్పించాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డి డబ్ల్యు ఓ హేమ భార్గవి , ఎంపీడీవో చెన్నారెడ్డి, తాసిల్దార్ బాల లక్ష్మి గ్రామ సర్పంచ్ దుర్గా రామ గౌడ్ ,సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

హోతి (కే) కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ లో అవగాహన సదస్సు

మొదటిపేజీ తరువాయి

బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. విద్యార్థిను లకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉపాధ్యా యులు మనకు దిశా నిర్దేశకులని, వారిని గౌరవించడం మన విధి అని తెలియజేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. బాల కార్మిక నిరోధక చట్టం విద్యార్థులకు తెలియ జేసారు. కార్యక్రమంలో న్యాయ వాదులు ప్రధానోపాధ్యాయులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముచ్చర్ల లో వరి కోత మిషన్ విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ యంత్రం దగ్ధం

మొదటిపేజీ తరువాయి

స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ పొలంలో హార్వెస్టర్ మిషన్ తో వరి కోస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు చేలరేగి మిషన్ పై పడ్డాయి.దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించినట్లు తెలిపారు.వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ వాహనం నుండి కిందకు దిగి పరుగు తీయగా భారీగా చెలరేగిన మంటలకు హార్వెస్టర్ మిషన్ పూర్తిగా కాలి బూడిదయింది. వెంటనే ఫైర్ ఇంజన్ సమాచారం ఇవ్వగా హుటా హుటిగా సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



విజ్ఞాన వికాసానికి వేదికగా మండల స్థాయి క్విజ్ పోటీలు

- మండల స్థాయి క్విజ్ పోటీలను పరిశీలించిన

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించడం మరియు సాధారణ పరిజ్ఞానం (జనరల్ నాలెడ్జ్) పట్ల ఆసక్తిని కలిగించాలనే ఉన్నత లక్ష్యంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో, చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని కేజీ విబి పాఠశాలలో,జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలు కేజీవిబీ మరియు మోడల్ స్కూల్ లలోవిద్యార్థులకుమండల స్థాయి క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.క్విజ్ జరుగుతున్న తీరును, విద్యార్థులకు అడుగుతున్న జనరల్ నాలెడ్జ్, సైన్స్, గణితం మరియు సాంఘిక శాస్త్ర ప్రశ్నల ప్రమాణాలను పరిశీలించారు.విద్యార్థులతో పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ పరీక్షలలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. పాఠ్యపుస్తకాలతో పాటు సమకాలీన అంశాలపై (కరెంట్ అఫైర్స్) అవగాహన పెంచుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో పుస్తక పఠనం మరియు వార్తాపత్రికలు చదివే అలవాటు పెరిగిందని సూచించారు.రాబోయే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు సిద్ధమవడానికి ఇది ఒక చక్కని వేదికగా మండల స్థాయి క్విజ్ పోటీలు నిలుస్తాయన్నారు. చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో ఇలాంటి విద్యా సంబంధిత కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు.





డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 30 రోజుల జైలు శిక్ష

- రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 18వ తేదీన నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న నర్సాపూర్‌కు చెందిన వడ్ల అన్నమాచారిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి నర్సాపూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసు వివరాలనుపరిశీలించిన న్యాయమూర్తి అతనికి 30 రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఆదేశాల మేరకు శిక్ష పడిన వ్యక్తిని సంగారెడ్డి జిల్లా కందిలోని జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైజరిమానాలతో పాటు జైలు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మద్యం సేవించిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జాతీయ పక్షికి ప్రాణదానం..

ముళ్ల పొదల్లో చిక్కుకున్న నెమలిని

కాపాడిన వేల్పుగొండ గ్రామస్తులు.!

టేక్మాల్, నవంబర్ 20: ప్రజా జ్యోతి.

వేల్పుగొండ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అద్భుతమైన మానవత్వాన్ని చాటుకున్నారు. ముళ్ల పొదల్లో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న జాతీయ పక్షి నెమలిని సురక్షితంగా కాపాడి, శుక్రవారం అటవీశాఖ అధికారులకు అప్పగించారు.గ్రామ చెరువు సమీపంలోని గుట్టపై నుంచి వచ్చిన ఒక నెమలి ప్రమాదవశాత్తూ దట్టమైన ముళ్ల పొదల్లో చిక్కుకుపోయింది. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలు దీనిని గమనించి వెంటనే సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్‌లకు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి నెమలికి ఎటువంటి గాయాలు కాకుండా చాకచక్యంగా పొదల్లో నుంచి బయటకు తీశారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాల సిబ్బంది నెమలికి ప్రాథమిక చికిత్స అందించి, అవసరమైన ఇంజక్షన్ వేశారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సెక్షన్ అధికారి అన్సార్, బీట్ ఆఫీసర్ వెంకటేశం తమ సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. ఎంపీడీవో సత్యనారాయణ సమక్షంలో గ్రామస్తులు నెమలిని క్షేమంగా అటవీశాఖ అధికారులకు అప్పగించారు. జాతీయ పక్షి ప్రాణాలను కాపాడిన వేల్పుగొండ గ్రామస్తులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏపీఓ పౌలు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, జీపీఓ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



వేసవి గండం గట్టెక్కాలంటే నీటి సంరక్షణే శరణ్యం.!

- ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకోండి..

- వేల్పుగొండ గ్రామసభలో ప్రజలకు ఎంపీడీవో సత్యనారాయణ పిలుపు.

టేక్మాల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి)





రాబోయే వేసవిలో తలెత్తబోయే తీవ్ర తాగునీరు, సాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రజలందరూ ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలని టేక్మాల్ మండల ఎంపీడీవో సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో సర్పంచ్ నీరుడి దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జలసిరి గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు.నీటి చుక్కను ఒడిసిపడితేనే భవిష్యత్తుఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వచ్చే వేసవిలో నీటి కష్టాలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. భూగర్భ జలాలను పెంపొందించుకోవడం ద్వారానే కరువు పరిస్థితులను అధిగమించగలమని స్పష్టం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జలసిరి' పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పొలాల్లో వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ కట్టడాలను ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి వేసవిలోనూ ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసుకునే వీలుంటుంది. ఇంటికో ఇంకుడు గుంత: గ్రామంలో వృథా నీరు భూమిలోకి ఇంకేలా ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి. పచ్చదనం పెంపు:, పారిశుద్ధ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటి ముందు కనీసం రెండు మొక్కలు నాటి సంరక్షించాలి.ఉపాధి హామీతో ఆస్తుల కల్పన: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు స్థానికంగా పని దొరకడంతో పాటు గ్రామంలో శాశ్వత నీటి వనరులు సమకూరుతాయని తెలిపారు.కార్యక్రమం చివరలో నీటి సంరక్షణపై గ్రామస్తులు, అధికారులతో కలిసి ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏపీవో పౌలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఏఈఓ సుభాష్, గ్రామ పాలన అధికారి సురేష్, పశువైద్యశాల సిబ్బంది అమృత, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంప్రకాష్, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు కవిత, సంగమణి, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా వర్కర్ దివ్య, వార్డు సభ్యులు దేవసాయం, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

కొల్చారం గ్రామంలో 78 మందికి చేయూత పింఛన్లు మంజూరు.....

– అర్హులైన ప్రతి పేదవాళ్లను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం....

– కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్.....

కొల్చారం,నవంబర్20(ప్రజా జ్యోతి)



అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ అన్నారు. కొల్చారం గ్రామానికి చెందిన 78 మంది అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లను మంజూరు చేసిందన్నారు . మంజూరైన పెన్షన్లకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ కాపీలను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ లబ్ధిదారులకు ఘనంగా అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గతంలో పెన్షన్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర అర్హులైన పేదలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరిగిందని అన్నారు. పేదల కష్టాలను గుర్తించి, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి చేయూతనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణి గోపి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ ప్రభాకర్, వార్డ్ మెంబర్స్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రామాయంపేటలో కాంగ్రెస్‌కు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరిక..

- పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో

మాజీ మంత్రి తన్నీరు. హరీశ్‌రావు సమక్షంలో

పార్టీలో చేరిన యువకులు..

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ కౌన్సిలర్ రాఫ్ శ్యామ్‌తో పాటు సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదే. చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్‌రావు, కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, నాయకులు ఉమామహేశ్వర్, ఆసనోదిన్,అహ్మద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి..

(ప్రజా జ్యోతి)

పెద్ద శంకరంపేట కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని గత నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఈ డిఈ కి అడుగుతే పట్టించుకోవడంలేదని కార్మికులు తెర్పడం జరిగింది జీతాలు కార్మికులు అడుగుతే బెదిరిస్తున్నారని తెలుపుతున్నారు వచ్చే పదివేల జీతం కు మా కుటుంబం ఎలా పోషించాలని కార్మికుల ఆవేదం వ్యక్తం చేస్తున్నారు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో వాటర్ నిలిపివేస్తామని డిమాండ్ చేస్తున్నారు.



ప్రోటోకాల్ ఉల్లంఘన...

- గ్రామ పంచాయతీ భవన నిధులు బిఆర్ ఎస్ పార్టీవా..

- నిధులు కేంద్ర ప్రభుత్వానివి మెదక్ ఎంపీ కి ఆహ్వానం

- పంపని అధికారులు- జిల్లా భాజపా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడంలో ప్రోటోకాల్ ఉల్లంఘన -- బీఆర్ఎస్ నాయకుల తీరుపై బీజేపీ తీవ్ర ఖండనఈరోజు మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. తుక్కాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించే విషయంలో కనీస ప్రభుత్వ ప్రోటోకాల్ పాటించకుండా, గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు తగిన గుర్తింపు ఇవ్వకుండా గ్రామ బీఆర్ఎస్ నాయకులే స్వయంగా ప్రారంభించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. ఈ వ్యవహారాన్ని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. తుక్కాపూర్ గ్రామంలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామ పంచాయతీ భవనంతో పాటు సీసీ రోడ్లు, మహిళా సమాఖ్య భవనం, డ్రైనేజీ వ్యవస్థ తదితర అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే, ఆ అభివృద్ధికి సహకరించిన కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తించకుండా, రాజకీయ స్వార్థంతో వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఏ ఒక్క పార్టీకి లేదా వ్యక్తికి సంబంధించినవి కావని, అవి ప్రజల సొమ్ముతో ప్రజల కోసమే చేపట్టేకార్యక్రమాలని



గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ అనేది వ్యక్తిగతఇష్టాయిష్టాలకు సంబంధించిన అంశం కాదని, అది రాజ్యాంగబద్ధమైన మరియు పరిపాలనా పరమైన విధానమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఏ నిధులతో ఏ పనులు జరుగుతున్నాయో పారదర్శకంగా



వెల్లడించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులను రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చకుండా, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా నిర్వహించాలని హితవు పలికారు.తుక్కాపూర్ గ్రామంలో జరిగిన ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై సంబంధిత అధికారులు స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ , కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ , బూత్ అధ్యక్షుడు అయిలి కృష్ణ, మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివప్పగారి సతీష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గిరి, రవికాంత్, మండల ఉపాధ్యక్షుడు వెంకట్, రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, గంగరాజు, సాయి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగరావు,మెదక్ బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ , బిజెపి కొల్చారం మండలం గిరిజన మోర్చా అధ్యక్షులు అంజి, ఎనగండ్ల శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ శివప్రసాద్, మంధాపూర్ బూత్ అధ్యక్షుడు శేఖర్, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు ఖలీల్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏడుపాయల టీ జంక్షన్ వద్ద అక్రమ మట్టి రవాణా.....

- అధికారుల అండదండలపై ప్రజల అనుమానాలు.....

కొల్చారం,నవంబర్ 20(ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతాం శెట్టిపల్లి గ్రామ శివారులో ఉన్న ఏడుపాయల టీ జంక్షన్ వద్ద అక్రమ మట్టి రవాణా జరుగుతోందంటూ స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో మట్టి తవ్వకాలు, రవాణా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ మట్టి రవాణా వెనుక అధికారుల అండదండలు ఉన్నాయా? రాజకీయ నాయకుల పలుకుబడి పనిచేస్తోందా? అంటూ స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.





అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇళ్ల నిర్మాణాల పేరుతో గెస్ట్‌హౌస్‌లు నిర్మించి వాటిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ విషయాలు అధికారుల దృష్టికి వెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల అండదండలు, రాజకీయ పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నంతకాలం ఇలాంటి వ్యవహారాలకు అడ్డుకట్ట పడదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఏడుపాయల టీ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలు, రవాణా, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి

- జిల్లా స్థాయి ఫైనల్ క్విజ్ పోటీలు 02 డిసెంబర్

- మెదక్ జిల్లాలో మండల స్థాయి క్విజ్ పోటీలు విజయవంతం

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీసి, వారిలో విజ్ఞానం, తార్కిక ఆలోచనా సామర్థ్యం, పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధమయ్యేలా చేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న లి"మెదక్ జిల్లా క్విజ్ పోటీలు -- 2026"లిలో భాగంగా శుక్రవారం జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయనీ,జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన ఈ పోటీలలో ఆయా మండలాల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు , ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన 8వ, 9వ మరియు 10వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారరూ.శంకరంపేట-ఆర్ మండలంలో నిర్వహించిన క్విజ్ పోటీలను పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ నాగేష్ టేక్మాల్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

హవేలీఘన్పూర్ మండలం లో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలను పరిశీలించారు.

మండల స్థాయి పోటీలలో ప్రతి మండలం నుండి 8వ, 9వ మరియు 10వ తరగతులకు చెందిన ఒక్కొక్క విద్యార్థి చొప్పున మొత్తం ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంబంధిత అధికారులు



మెమెంటోలు అందజేసి అభినందించారు.

జిల్లా స్థాయి సెమీఫైనల్

మండల స్థాయిలో ఎంపికైన జిల్లాలోని 21 మండలాలకు చెందిన మొత్తం 63 మంది విద్యార్థులతో 26 నవంబర్ 2026న జిల్లా స్థాయి సెమీఫైనల్ క్విజ్ పోటీలు నిర్వహించబడతాయి.ప్రతి మండలం నుండి ఎంపికైన ముగ్గురు విద్యార్థులతో పాటు ఒక గైడ్ టీచర్ జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొంటారు. సెమీఫైనల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6 టీమ్‌లను ఫైనల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా స్థాయి ఫైనల్ పోటీలు:

జిల్లా స్థాయి ఫైనల్ క్విజ్ పోటీలు 02 డిసెంబర్ 2026న ఐ డి ఓ సి సమావేశ మందిరము మెదక్ లో నిర్వహించబడతాయనీ,ఫైనల్



పోటీలలో విజేతలకు క్రింది విధంగా నగదు బహుమతులు అందజేయబడతాయన్నారు.- ప్రథమ బహుమతి: ?90,000/- (తొంభై వేల రూపాయలు)- ద్వితీయ బహుమతి: ?60,000/- (అరవై వేల రూపాయలు)- తృతీయ బహుమతి: ?30,000/- (ముప్పై వేల రూపాయలు)విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారిలో పోటీ స్ఫూర్తిని పెంపొందించడం, సాధారణ జ్ఞానం మరియు తార్కిక ఆలోచనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ క్విజ్ పోటీలను విజయవంతం చేయడానికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు.

గ్రామగ్రామాన ముదిరాజ్ జెండా ఆవిష్కరణకు పిలుపు

నవంబర్ 21న ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

అందోల్, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):



ముదిరాజ్‌ల ఐక్యత, ఆత్మగౌరవం, సంఘటిత శక్తిని చాటేలా నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు పి. నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి పల్లె, గ్రామం, పట్టణంలో ముదిరాజ్ జెండాలను ఆవిష్కరించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్‌లంతా ఐక్యంగా ముందుకు సాగుతూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్, ముదిరాజ్ నియోజకవర్గ కన్వీనర్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, మాసానిపల్లి సర్పంచ్ బంటు సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ప్యాట కృష్ణమోహన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిన్నగారి కృష్ణ, పి. సంజయ్, బుచ్చయ్య, అర్జున్, యాదయ్య, శంకర్, గురువయ్య, ప్రవీణ్ కుమార్ తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

రీ సర్వే అభ్యంతరాల దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ

నవంబర్ 20 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ మండలంలోని పాశాపూర్ గ్రామంలో భూ రీ సర్వేకు సంబంధించి 9(2) నోటీసులు జారీ చేసిన అనంతరం భూ యజమానుల నుంచి అందిన అభ్యంతరాల దరఖాస్తులపై ఈరోజు మెదక్ ఆర్డీవో రామాదేవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9(2) నోటీసుల అనంతరం అందిన అభ్యంతర పిటిషన్లను పరిశీలించి, భూ యజమానులు లేవనెత్తిన సమస్యలు, అభ్యంతరాలపై చర్చించారు. సంబంధిత భూముల వివరాలు, రెవెన్యూ మరియు సర్వే రికార్డులను పరిశీలిస్తూ అభ్యంతరాల పరిష్కారానికి అవసరమైన చర్యలపై సమీక్షించారు.భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు బస్వ మాణయ్య సేవలు చిరస్మరణీయం

నిజాం నిరంకుశ పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఉక్కు మనిషి

అందోల్, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):

అందోల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ బస్వ మాణయ్య జయంతి వేడుకలను జోగిపేట పట్టణంలోని చారిత్రాత్మక క్లాక్ టవర్ మధ్య రంగం వద్ద జోగిపేట మున్సిపల్ పట్టణ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన జయంతి సభలో వక్తలు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా బస్వ మాణయ్య చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. తన పోరాటంతో గ్రామీణ ప్రజల్లో చైతన్యం నింపి రజాకార్లను తరిమికొట్టడంలో కీలక పాత్ర పోషించిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రోత్సాహమిచ్చి, అస్పృశ్యత నిర్మూలన, కుల వివక్షకు వ్యతిరేకంగా కృషి చేసిన మహనీయుడని గుర్తుచేశారు.



జోగిపేట పట్టణ అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు చిరస్మరణీయమన్నారు.బస్వ మాణయ్య జీవిత చరిత్ర, ప్రజాసేవ, పోరాట స్ఫూర్తిని భావితరాల విద్యార్థులకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్లు డి.బి. నాగభూషణం ముదిరాజ్, ఎం. మల్లికార్జున్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం ముదిరాజ్, సార శ్రీధర్, బిర్ల శంకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్



డాకూరి శివశంకర్, కౌన్సిలర్ అరుణ్ కుమార్, బస్వ మాణయ్య కుటుంబ సభ్యులు బస్వ యుధిష్టర్, గాయత్రి, ఐత్రి, బస్వ సత్యప్రకాష్, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

కుటుంబానికి పెద్ద దిక్కు..

ఇందిరమ్మ బీమా!

ఆపదలో ఆదుకునేలా రూ.5 లక్షల జీవిత భద్రత

పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపనున్న ప్రభుత్వ పథకం

అందోల్, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):

కుటుంబాన్ని పోషించే పెద్ద వ్యక్తి అకస్మాత్తుగా దూరమైతే ఆ ఇంటి పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆదాయం నిలిచిపోవడం, పిల్లల చదువులు, కుటుంబ పోషణ, అప్పుల భారం.. ఇలా ఎన్నో సమస్యలు ఆ కుటుంబాన్ని చుట్టుముడతాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించనుంది.

ఆపదలో రూ.5 లక్షల అండ

కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఆధారంగా ఈ పథకం వర్తించనుంది. అనుకోని ఆపద ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించడంతో పాటు భవిష్యత్తుపై భరోసా కల్పించనుంది. పేద కుటుంబాలకు జీవిత భద్రత కల్పించే దిశగా



ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది.

రెండో వార్డులో శ్రీకారం

ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో అందోల్--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ కోషికే రాజశేఖర్ అధ్యక్షతన పథకాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలైన లక్ష్యం ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడమేనని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ



పథకం వివరాలను తెలుసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించే ఇలాంటి కార్యక్రమాలు కుటుంబాల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్. సురేందర్‌గౌడ్, కౌన్సిలర్లు పట్లోళ్ల శ్రీనివాస్, మర్రి అరుణకుమారి, తోట్ల రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు పిట్ల భాగ్యలక్ష్మి, పిట్ల లక్ష్మణ్, డేవిడ్, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, అల్లే శ్రీకాంత్, దుర్గేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పడిగే సత్యం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

- నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే

ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ కోడి గంగారం

కల్లేర్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కల్లేర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు గుంజుకూరి వెంకన్న నూతన ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారం, ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్ పాల్గొని భూమిపూజ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారం, ఉపసర్పంచ్ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతంగా పక్కా ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూ రుగుల పోచయ్య, గైని దేవదాస్ వార్డు సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 30 రోజుల జైలు శిక్ష

- విధించిన నర్సాపూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

- నర్సాపూర్ ఎస్సై ఏ.రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

నర్సాపూర్ 20 నవంబర్ (ప్రజా జ్యోతి)



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడిపిన ఓ వ్యక్తికి నర్సాపూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 30 రోజుల జైలు శిక్ష విధించింది.వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 18వ తేదీన నర్సాపూర్ ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న వడ్ల అన్నమాచారి, తండ్రి వడ్ల కృష్ణమాచారి, నివాసం నర్సాపూర్ గ్రామము మరియు మండలం గారిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.మద్యం సేవించి వాహనం నడిపినట్లు గుర్తించిన పోలీసులు అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. అనంతరం గురువారం నర్సాపూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరిచారు.కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి వడ్ల అన్నమాచారి 30 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు శిక్ష పడిన వ్యక్తిని సంగారెడ్డి జిల్లా కందిలోని జైలుకు తరలించారు.

రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి:ఎస్సై రంజిత్ రెడ్డి

ఈ సందర్భంగా నర్సాపూర్ ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని,మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారు

వడ్డీ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- సర్వత్ మైక్రో ఫైనాన్స్ ప్రత్యేక ప్రచార కార్యక్రమం

- వడ్డీ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం మతాలకు అతీతంగా

చిన్న వ్యాపారులు, నిరుపేదలకు వడ్డీ లేని రుణాల అందజేత

జహీరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)

వడ్డీ రహిత సమాజ నిర్మాణంతో పాటు ఆర్థికంగా వెనుక బడిన వర్గాలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడ మే లక్ష్యంగా సర్వత్ ఇంట్రెస్ట్ ఫ్రీ మైక్రో ఫైనాన్స్ తెలంగాణ రీజియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు 'వడ్డీ రహిత మన సమాజం' ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖిద్మత్ మైయాక్స్ జహీరాబాద్ అధ్యక్షులు మహమ్మద్ రఫీయోద్దీన్ మాట్లాడుతూ... మతాలకు అతీతంగా చిన్న వ్యాపారులు, చిరువ్యాపారు లు, మధ్యతరగతి కుటుంబా లు, అవసరమైన వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థిక స్వావలంబనకు చేయూత నిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలు ఏ ఒక్క మతానికో, వర్గానికో పరిమితం కాదని స్పష్టం చేశారు. బీఎంసీ సభ్యులు మహమ్మద్ అయూబ్ అహ్మద్ మాట్లాడుతూ, జహీరాబాద్ లో గత 11 సంవత్సరాలుగా సర్వత్ ఇంట్రెస్ట్ ఫ్రీ మైక్రో ఫైనాన్స్ సొసైటీ సేవలందిస్తోందని, తెలంగాణలోని 46 సొసైటీల ద్వారా ఇప్పటి వరకు వేలాది మందికి వడ్డీ రహిత రుణాలు అందించినట్లు వెల్లడించారు.బీఎంసీ సభ్యులు మహమ్మద్ నసీరోద్దీన్ మాట్లాడుతూ,



సుహూలత్ రీసెర్చ్ డెవలప్ మెంట్ ఫౌండేషన్ (ఎస్ ఆర్ డి ఎఫ్) విజన్-2030లో భాగంగా తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో సేవలను విస్తరించ నున్నట్లు తెలిపారు. 2030 నాటికి మరో 100 శాఖలను ఏర్పాటు చేయడంతో పాటు సభ్యత్వాన్ని ఐదు లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుత 15 రోజుల ప్రత్యేక ప్రచారం ద్వారా వడ్డీ రహిత ఆర్థిక వ్యవస్థపై ప్రజల్లో



అవగాహన పెంపొందించి, మరింత మందిని ఈ సామాజిక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. 'వడ్డీకి స్వస్తి పలుకుదాం. ప్రతి ఇంటా ఆర్థిక సౌభాగ్యాన్ని తీసుకు వద్దాం" అనే సందేశంతో ప్రజలందరూ ఈ ఉద్య మానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మి కంగా సందర్శించిన మండల విద్యాధికారి

- నాణ్యమైన విద్య, ఎఫ్.ఎల్.ఎన్. సామర్థ్యాలు,

- విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత

జహీరాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ కోహీర్ మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మి కంగా సందర్శించారు. ఆయన సందర్శించిన పాఠశాలలు. ఎంపీయూపీఎస్ పైడి గుమ్మల్, (2)ఎంపీపీఎస్ నాగిరెడ్డిపల్లి (ఉర్దూ మీడియం), (3) ఎంపీయూపీఎస్ నాగిరెడ్డిపల్లి (తెలుగు మీడియం), (4) ఎంపీపీఎస్ లాల్‌సింగ్ తండా ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆయా పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను, బోధనా అభ్యసన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీ లించారు. పాఠశాలలకు సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేసి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యా యులకు పలు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు.

- ఉపాధ్యాయులకు మరియు ప్రధానోపాధ్యా యులకు కీలక సూచనలు :

ఈ సందర్భంగా ఉపాధ్యా యులను ఉద్దేశించి మండల విద్యాధికారి పలు ముఖ్య మైన సూచనలు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, హోంవర్క్ పుస్తకాలను ప్రతిరోజూ తప్పనిసరిగా తనిఖీ చేయాలి. “ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి అభ్యసన సామర్థ్యా లను ఎప్పటికప్పుడు సమీక్షించాలి.’ –“ ఎఫ్.ఎల్.ఎన్.(ఫౌండేషనల్ లిటార్సీ న్యూమరాసి)కు సంబంధించిన మొత్తం 12 సామర్థ్యాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.’ – “విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయు లు తల్లిదండ్రులతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, సమన్వ యంతో పనిచేయాలి.“–పాఠశాల మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్ర పరుస్తూ పరిశుభ్రమైన వాతా వరణాన్ని నిర్వహించాలి.’ “విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు పాఠశాలల్లోని నీటి



ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచి, తాగునీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.’

“. నాగిరెడ్డిపల్లి ఎంపీయూపీ ఎస్‌లో బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవ వేడుకలు :

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, నాగిరెడ్డిపల్లిని సందర్శించిన సందర్భంగా మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, సమాన విద్యా అవకాశాలు మరియు బాలల స్నేహపూర్వక పాఠశాల వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి బాలబాలికకు ప్రేమ, సంరక్షణ, గౌరవం మరియు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరాన్ని వివరించారు.పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ దృష్టికి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు అభివృద్ధికి సంబంధించిన అంశాలను మండల విద్యాధి కారి తీసుకువచ్చారు.



సర్పంచ్ శ్రీకాంత్ స్వయంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా నని మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్‌కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రావంతి, ప్రశాంతి, సంతోష, తిరుమలేష్, శ్రిష, నగేశ్వర్ రావు, లాల్‌సింగ్, హమీద్ బిన్ సయీద్, స్వరాజ్ కుమార్ తదితర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే నాణ్యమైన విద్య సాధ్యం

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపుదల మరియు బాలల హక్కుల పరిరక్షణకు ఉపాధ్యాయు లు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని మండల విద్యాధికారి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

హామీలు అమలు చేయలేని అసమర్థతను కప్పిపుచ్చేందుకే హరీష్ రావుపై విమర్శలా ?

- సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే మాణిక్ రావు,

- మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ నవంబర్ 20(ప్రజా జ్యోతి న్యూస్)



మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిన్న సిద్దిపేట సభలో చేసిన వ్యాఖ్యలను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేయడంపై దృష్టి పెట్ట కుండా, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావు పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్య మంత్రి, ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, వంటలకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఇచ్చిన హామీల అమలు, పేదలకు సంక్షేమ పథకాల అందజేత వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్ట మైన కార్యాచరణ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని, రాజకీయ విమర్శలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యత ఇవ్వా లని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,నాయకులు రాములు, రవి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే. యం.భూపాల్ రెడ్డి

కల్హేర్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తల్లి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, ఉపసర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సంఘప్ప, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, నరసింహ గౌడ్, బాలయ్య, విఠల్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం

జహీరాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి న్యూస్)





జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం నిర్వహణ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం, జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని మొత్తం 37 వార్డులలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని తేదీ 20.11.2026 నాడు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అన్ని వార్డులలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, సంబంధిత వార్డులలో రేషన్ కార్డుల ఆధారంగా అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తుల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగింది. కార్యక్రమాన్ని పర్యవేక్షిం చేందుకు చైర్‌పర్సన్, పురపాలక సంఘం కమిషనర్ వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన క్యాంపులను సందర్శించి, నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పురపాలక సంఘం తరఫున అవసర మైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

మహాదేవ్‌పల్లిలో టీబీ నివారణపై అవగాహన కార్యక్రమం

- టీబీ లక్షణాలను గుర్తించి వెంటనే పరీక్షలు చేయించుకోవాలి

- వైద్యాధికారి డాక్టర్ జెబా

లికల్ఫోర్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:



క్షయ వ్యాధి (టీబీ) నివారణ, వ్యాధి లక్షణాలు, చికిత్స పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కల్ఫోర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సి) వైద్యాధికారి డాక్టర్ జెబా ఆధ్వర్యంలో మహాదేవ్‌పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జెబా మాట్లాడుతూ.. క్షయ వ్యాధి (టీబీ) ఒక అంటువ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తించి వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయిలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం, కారణం లేకుండా బరువు తగ్గడం, దగ్గినప్పుడు కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.టీబీ బాధితులు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా, నిర్ణీత కాలం పాటు వినియోగించాలని, మధ్యలో మందులు ఆపకూడదని వివరించారు. దగ్గినప్పుడు నోటికి రుమాలు లేదా టిష్యూ అడ్డుపెట్టుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇళ్లలో గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.టీబీ వ్యాధిగ్రస్తులను వివక్షతో చూడకుండా వారికి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అండగా నిలవాలని, వ్యాధిపై ఉన్న అపోహలను వీడి సరైన అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న పరీక్షలు, చికిత్సా సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి పోచయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఎఫెక్ట్.. ప్రయాణికులకు బస్సు కష్టాలు!

సిద్దిపేట సభకు తరలిన ఆర్టీసీ బస్సులు.. శుక్రవారం కూడా పూర్తిస్థాయిలో రాని సర్వీసులు

గంటల తరబడి పటాన్‌చెరు బస్ టెర్మినల్‌లో ప్రయాణికుల పడిగాపులు..

బస్సులు పెంచాలని వేడుకోలు

సంగారెడ్డి, నవంబర్ 20, ప్రజాజ్యోతి ప్రతినిధి:

సిద్దిపేటలో ముఖ్యమంత్రి సభ ప్రభావం సామాన్య ప్రయాణికులపై తీవ్రంగా పడింది. సభకు గురువారం ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రయాణికుల రవాణా కష్టాలు శుక్రవారం కూడా కొనసాగాయి. బస్సుల కొరతతో గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పటాన్‌చెరు బస్ టెర్మినల్‌లో మియాపూర్, బాలానగర్, హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. రోజూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని, సమయానికి బస్సులు అందుబాటులో లేక ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సభ ముగిసినా తప్పని బస్సు కష్టాలు

గురువారం సిద్దిపేటలో జరిగిన సీఎం సభకు వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్లు శుక్రవారం విధులకు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడంతో బస్సుల నిర్వహణపై ప్రభావం పడిందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. దీంతో సాధారణంగా నడవాల్సిన సర్వీసులు కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకవైపు బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుండగా, మరోవైపు వచ్చిన బస్సుల్లో విపరీతమైన రద్దీతో ప్రయాణం నరకప్రాయంగా మారుతోందని వాపోతున్నారు.

మహిళా ప్రయాణికులపై కండక్టర్ల అసహనం?



బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల పట్ల కొందరు కండక్టర్లు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవసరం లేకపోయినా ప్రయాణాలు చేస్తున్నారంటూ మహిళలను దురుసుగా మాట్లాడటం, బూతులు తిడుతూ అవమానిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాల్సిన సిబ్బంది ఇలా ప్రవర్తించడం సరికాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రయాణికులతో గౌరవంగా మాట్లాడేలా ఆర్టీసీ అధికారులు సిబ్బందికి తగిన సూచనలు చేయాలని కోరుతున్నారు.

సిటీ బస్సుల్లో చిల్లర వసూళ్ల ఆరోపణలు

పటాన్‌చెరు నుంచి మియాపూర్, బాలానగర్ వైపు ప్రయాణించే వారిపై మరో భారం పడుతోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రూ.15, రూ.35, రూ.45 టికెట్ ధరలకు టికెట్లు తీసుకున్నప్పుడు తిరిగి ఇవ్వాల్సిన రూ.5 చిల్లర ఇవ్వకుండా కొందరు కండక్టర్లు తమ వద్దే ఉంచుకుంటున్నారని వాపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే చిల్లర తీసుకురావాల్సిన బాధ్యత ప్రయాణికులదేనంటూ తప్పించు



కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే మార్గాల్లో ఇలాంటి వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

బస్సులు పెంచాలి.. ప్రయాణికులను ఆదుకోవాలి

పటాన్‌చెరు ప్రాంతంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సీఎం సభలు, ఇతర ప్రత్యేక కార్యక్రమాల పేరుతో సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ బస్సులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. పటాన్‌చెరు నుంచి మియాపూర్, బాలానగర్, హైదరాబాద్ వైపు అదనపు సర్వీసులు నడపడంతో పాటు రద్దీ సమయాల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా రవాణాపై ఆధారపడే సామాన్యుల ప్రయాణ కష్టాలను అధికారులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నూతన దుస్తుల పంపిణీ

- ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని

ఉన్నత విద్యను అభ్యసించాలి: ప్రిన్సిపాల్ కృష్ణకుమార్



కల్హేర్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాల్లో భాగంగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది అకౌంటెంట్ శోభన్ బాబు, సీఏ జబ్బార్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నూతన దుస్తులను అందజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కోడి గంగారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోడి గంగారాం, పాలకవర్గ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, ఐకేపీ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ల ముసుగులో అక్రమాలకు చెక్..

- నెంబర్ ప్లేట్లు లేకుండా, నకిలీ నెంబర్ ప్లేట్లు, మాస్క్డ్ నెంబర్ ప్లేట్లతో తిరిగే వాహనదారులపై కొరడా..

- ఎస్పీ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో మెగా వెహికల్ చెకింగ్.. 174 వాహనాలు సీజ్..

- పెండింగ్ చలాన్లు ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి.. యజమానులకు కౌన్సెలింగ్..

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.









సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకొని లేదా నెంబర్ ప్లేట్లను కనిపించకుండా (మాస్క్డ్ నెంబర్ ప్లేట్లు) చేసి రోడ్లపై తిరిగే వాహనదారులపై సంగారెడ్డి జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో మెగా వెహికల్ చెకింగ్ (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న 174 వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనాలకు నిబంధనల ప్రకారం సరైన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు ఉండటం తప్పనిసరి అని, కొందరు వాహనదారులు ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్లు లేకుండా, నకిలీ నెంబర్లతో లేదా నెంబర్ ప్లేట్లు కనిపించకుండా మార్పులు చేసి వాహనాలు నడుపుతున్నారని, ఇలాంటి చర్యల వల్ల నేరాలకు పాల్పడిన వారిని గుర్తించడం, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించడం కష్టతరమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.అలాగే, వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్న వాటిని కూడా గుర్తించి, సంబంధిత వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు, పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించి క్లియర్ చేసుకోవాలని సూచించడం జరుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, స్పష్టంగా కనిపించే విధంగా సరైన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, పెండింగ్ చలాన్లను సకాలంలో చెల్లించాలని సూచించారు.నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ హెచ్చరించారు.

నర్సాపూర్ లో అంగరంగ వైభవంగా ఆలయ పునఃప్రతిష్ట

భజభజంత్రీలు.. బోనాలతో పులకించిన గ్రామం

ఝరాసంగం నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

ఝరాసంగం మండలం నర్సాపూర్ గ్రామం గురువారం భక్తి పారవశ్యంతో మునిగిపోయింది. గ్రామంలోని హనుమాన్ మందిరంలో గజస్తంభం ప్రతిష్ట, నవగ్రహాల ఆలయ ప్రతిష్ట, పోచమ్మ, శ్రీలక్ష్మి, భూ లక్ష్మి ఆలయాల పునఃప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గజస్తంభ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, అమ్మవార్ల పునఃప్రతిష్టలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు, కలశ స్థాపనలతో ఆలయ ప్రాంగణం మొత్తం దైవ భావనతో నిండిపోయింది. ఈ మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అమ్మవారి బోనాల ఊరేగింపు. భజభజంత్రీలు, డప్పు వాయిద్యాల మధ్య మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, పసుపు కుంకుమలతో బోనాలు ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. యువకుల కోలాటాలు, భజనలతో గ్రామ వీధులన్నీ భక్తి రసంతో మార్మోగాయి. గ్రామస్తులు తమ మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నారు. జహీరాబాద్ వాస్తవ్యులు పట్లోల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ పుణ్య కార్యక్రమానికి బర్దిపూర్ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్, మల్లన్న గట్టు మహారాజు బసవలింగ అవధూతగిరి మహారాజ్ లు విచ్చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. గ్రామం సుభిక్షంగా, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోల్ల జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలోజీ మహిపాల్, మాజీ సర్పంచ్ లు కె.హనుమత్ రెడ్డి, ఎం.సంగారెడ్డి, గ్రామ పెద్దలు బి.ధర్మారెడ్డి, పి.ధర్మారెడ్డి, బి.విఠల్ తో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా గ్రామ పెద్దలు వచ్చిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





ముఖ్యమంత్రి స్థాయికి తగని భాషలో మాట్లాడటం

ప్రజాస్వామ్యానికి అవమానం

- ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం

జహీరాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల పై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సిద్దిపేటలో నిర్వహించిన సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను ఉద్దేశించి ఉపయో గించిన అసభ్య కరమైన, అనుచిత మైన భాషను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజా స్వామ్యంలో రాజకీయ విమర్శలకు,ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. అయితే ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి తన స్థాయిని, హోదాను మరచిపోయి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు దిగడం తగదు. ప్రజలు ముఖ్యమంత్రికి అధికారం ఇచ్చింది రాష్ట్రాన్ని పాలించడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించ డానికి, అభివృద్ధి చేయ డానికి తప్ప రాజకీయ ప్రత్యర్థులను అవమానించ డానికి కాదు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించాలి కానీ ప్రత్యర్థులను దూషించ డానికి లభించిన ఆయుధంగా భావించ కూడదు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం వంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు . ముఖ్యమంత్రి ఈ అంశాలపై దృష్టి సారించకుండా రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. కేసీఆర్ పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. కేటీఆర్, హరీశ్‌రావులు కూడా రాష్ట్ర రాజకీ యాల్లో కీలక పాత్ర పోషించిన నాయకులు. వారి పాలనపై విమర్శలు ఉంటే విధానాలు, నిర్ణయాలు, పనితీరు ఆధారంగా విమర్శిం చాలి. ప్రజలే అంతిమ నిర్ణేతలు. ముఖ్య మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, రాష్ట్ర ప్రజలకు మరియు రాజకీయ వ్యవస్థకు గౌరవం ఇచ్చే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాను. రాజకీయాల్లో పోటీ ఉండాలి కానీ వ్యక్తిగత కక్షలు, అసభ్య పదజాలం ఉండ కూడదు. అధికారంలో ఉన్నవారు తమ మాటలతో ఆదర్శంగా నిలవాలి. ప్రజాస్వామ్యంలో పదవి గొప్పది కావచ్చు, కానీ ఆ పదవికి గౌరవం తెచ్చేది వ్యక్తి ప్రవర్తనే అని గుర్తించు కోవాలి. ఈ కార్యక్రమం లో నాయకులు శివకుమార్, యం.డి.సలీమ్, సి.సంఘమేసశ్వర్ లు ఉన్నారు.

